పత్రికా ప్రకటన,　　　　　　　　　　　　పెద్దాపురం, డిసెంబరు-28, 2018.

2014వ సంవత్సరం నాటికి మంజూరు లేకుండ ఇళ్ళు నిర్మించుకున్న దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికి రూ.50 వేలు ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకున్నారని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. శుక్రవారం పెద్దాపురం హోంమంత్రి క్యాంపు కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన పేదరికంపై గెలుపు 3వ విడత కార్యక్రమాన్ని మంత్రి జిల్లా కలెక్టరు కార్తికేయమిశ్రాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దాపురం ఎంపిడిఓ పి.వసంతమాధవి అధ్యక్షతన జరిగిన యూనిట్లు పంపిణీ కార్యక్రమంలో హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ గతంలో మంజూరు లేకుండ2014 నాటికి ఇళ్ళు నిర్మించుకున్న పేదలకు రు.50 వేలు ఆర్థిక సహాయం అందచేస్తామని మంత్రి తెలిపారు. అర్హత ఉండి వయస్సులు తప్పుగా నమోదై పించన్లు పొందని వారికి జనవరిలో నిర్వహించే 6వ విడత జన్మభూమి కార్యక్రమంలో తహశీల్దార్లుతో విచారించి వారిని గుర్తించి వారికి పించన్లు అందచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జనవరి 4వ తేదీన 1600 కోట్లుతో నిర్మించిన పురుషోత్తపట్నం ఫేజ్-2 యూనిట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంబిస్తారని తెలిపారు. 10 వేలు కోట్లు బిసిలకు బడ్జెట్‌లో కేటాయించి బిసి సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే పేదరికంపై గెలుపు కార్యక్రమాన్ని నిర్వహించి బిసి, ఎస్.సి, ఎస్.టి, కాపు, మైనార్టీ వర్గాల వారికి కార్పొరేషన్ల ద్వారా చేతి పనివృత్తుల వారికి ఆధునిక ఉపకరణాలు, బ్యాంకులు ద్వారా రుణాలు అందచేస్తున్నట్లు చెప్పారు. పేదరికంపై గెలుపు 2 విడతలు ద్వారా ఆదరణ యూనిట్లు పంపిణీ చేయడం జరిగిందని ఇంకా మిగిలినవారికి 3వ విడత ఈ రోజు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు నియోజకవర్గంలో యూనిట్లు ద్వారా 1652 మందికి 10 కోట్ల 96 లక్షలు విలువగల యూనిట్లును పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఎస్.సి కార్పొరేషన్ ద్వారా 259 మందికి, 381.16 లక్షలు, బిసి కార్పొరేషన్ ద్వారా 225 మందికి 167.3 లక్షలు, కాపు కార్పొరేషన్ ద్వారా 659 మందికి 483.35 లక్షలు, మైనార్టీ 5 మందికి 10 లక్షలు, క్రిష్టియన్ మైనార్టీకి 5 మందికి 9.5 లక్షలు, ఆదరణ ద్వారా 499 మందికి 45.4 లక్షలు యూనిట్లును అందచేస్తున్నట్లు తెలిపారు. పెద్దాపురం నియోజకవర్గంలో సుమారు 1000 కోట్లుతో నియోజకవర్గ అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. త్వరలో బిసి రెసిడిన్సియల్ స్కూలు ప్రారంభించడం జరుగుతుందని అలాగే ఎస్.సి రెసిడెన్సియల్ స్కూలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. వయోవృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు రాష్ట్రవ్యాప్తంగా 55 లక్షలు పించన్లు అందచేస్తున్నామని తెలిపారు. ఎస్.సి, ఎస్.టి, బిసి వారి పిల్లల వివాహం నిమిత్తం చంద్రన్న పెళ్లికానుక ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో ఉన్న 2 మున్సిపాల్టీల్లోను, గ్రామాల్లోను మౌళిక వసతులు కల్పించామని తెలిపారు. పెద్దాపురం, సామర్లకోటలో డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగుతో చేపట్టిన పనులు చివరి దశకి వచ్చాయని, జనవరి నాటికి చేపట్టిన పనులన్నీ పూర్తిచేయడానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. జిల్లా కలెక్టరు ప్రోత్సహంతో జిల్లాలో అన్ని నియోజకవర్గాలలోను అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్రంలో జిల్లాని మొదటి స్థానంలో నిలపడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రం అభివృద్ధికి 24 గంటలు పనిచేస్తున్నారని రాష్ట్రంలోని ప్రాజెక్టులు, అమరావతిని అబివృద్ధిలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి పైసా పేదలకు చేరాలనే దృక్పదంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు మరింత చేరువ అవ్వడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని మంత్రి తెలిపారు.





ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కార్తికేయమిశ్రా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేదలకు అందించడంలో జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు. రాష్ట్రంలో 53 లక్షలు జనాభా గల ఈ జిల్లాలో 19 నియోజకవర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప చొరవతో హౌసింగు, పించను, రేషన్ మంజూరులో జిల్లాకు ఎక్కువ తీసుకురావడం అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు ఆదరణ పథకం క్రింద 600 కోట్లు యూనిట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే జనవరిలో 4వ విడతలో కూడ మిగిలిన వారికి అందచేయడం జరుగుతుందని అన్నారు. గతంలో బ్యాంకులు రుణాలు మంజూరులో సమస్యలు ఉండేవని ఇప్పుడు కొన్ని సమస్యలు ఉన్నప్పటికి మున్సిపల్ కమీషనర్లు, ఎం.పి.డి ఓలు తరచూ బ్యాంకు మేనేజరును సంప్రదించి రుణాలు మంజూరులో కృషి చేశారని అన్నారు. ప్రతివారు సంక్షే మపథకాలు పొందే విషయంలో అర్హత గురించి అవగాహన తెచ్చుకోవాలన్నారు. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముందుగా 2019 నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు కలెక్టరు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి పనులు చేశారని ప్రజలు వీటిని గుర్తించుకోవాలన్నారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం చేయడంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అనంతరం లబ్దిదారులకు వాషింగ్ మిషన్లు, ఆధునిక పరికరాలు, చెక్కులు మంత్రి, జిల్లా కలెక్టరు అందచేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్.పి.టి.సి సుందరపల్లి శివనాగరాజు, ఎం.పి.పి గుడాల రమేష్, పెద్దాపురం, సామర్లకోట వైస్ చైర్మన్లు కురిపూరిరాజు, యార్లగడ్డ రవిచంద్ర, ఆత్మా చైర్మన్ కె.రాంబాబు, సామర్లకోట ఏఎంసి వైస్ చైర్మన్ చిట్టిబాబు, బిసి కార్పొరేషన్ ఇడి జ్యోతి, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఫ్రాన్సిస్, ఆర్డీఓ ఎన్.ఎస్.వి.బి.వసంతరాయుడు, కమీషనర్లు వెంకటేశ్వరరావు, బి.ఆర్.శేషాద్రి, తోటకూర శ్రీను, కంటేబాబు, రంది సత్యనారాయణ, గుమ్మళ్ళ రామకృష్ణ, వార్డు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, లబ్దిదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

---

// సమాచార శాఖచే జారీ //

నెట్లో ఫొటోలు పంపబడినవి.